క్లుప్తంగా

ప్రజాస్వామికవాదులను గెలిపించాలి

ఖలీల్‌వాడి: ప్రజాస్వామిక వాదులను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు పేర్కొన్నారు. నగరంలోని నాందేవ్‌వాడలో ఉన్న సీపీఐ(ఎం) కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో సీపీఎం గెలుపునకు పార్టీ నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నూర్జహాన్, వెంకటేశ్, పెద్ది వెంకట్ రాములు, సుజాత, నన్నేసాబ్, కొండ గంగాధర్, జంగం గంగాధర్, పెద్ది సూరి పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన రాముడి పాదుకలు



నిజామాబాద్ సిటీ: అయోధ్య శ్రీ రాముడి పాదుకలు శుక్రవారం రాత్రి జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. భక్తుల సందర్శనార్థం నగరంలోని సుభాష్‌నగర్ రామాలయంలో శనివారం ఉదయం పాదుకలు ఉంచి ప్రత్యేక పూజలు చేయనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాదుకలను దర్శించుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ అమృతారెడ్డి కోరారు.

సెల్‌ఫోన్ అప్పగింత



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి పీఎస్ పరిధిలో సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు డిచ్‌పల్లి పీఎస్‌లో సెల్‌ఫోన్లను సీఐ కె.కృష్ణ శుక్రవారం అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను కనుగొని బాధితులకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిచ్‌పల్లి ఎస్సై మహేశ్, జక్రాన్‌పల్లి ఎస్సై తిరుపతి, ఐడీ పార్టీ టీమ్ సర్దార్, రాజేశ్వర్, లింగం, టెక్ టీమ్ భూపతి, భూమేశ్, సతీశ్, సందీప్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన



డిచ్‌పల్లి: మోర్తాడ్‌లో ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్–17 పోటీల్లో విజేతగా నిలిచిన ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల జట్టును ప్రిన్సిపాల్ సంగీత అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ కిషన్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజా రెడ్డి, పీఈటీ జ్యోత్స్న, టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



వర్ని(మోస్రా): మోస్రా మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు అధ్యక్షతన జరిగిన సమావేశానికి సర్పంచులు, అధికారులు గైర్హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరు కాకపోవడంతో తూతు మంత్రంగా సభను నిర్వహించి ముగించారు. వచ్చిన కొద్దిపాటి అధికారులు ఆయా శాఖల పనితీరును సభ దృష్టికి తీసుకువచ్చి సమావేశాన్ని మమ అనిపించారు. ఎంపీడీవో భారతి, ఎంఈవో శాంతకుమారి పాల్గొన్నారు.

కమీషన్ల కోసమే పనులు

- అభివృద్ధిలో పోటీ పడాలి అవినీతిలో కాదు
- అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ



ముదిరాజ్‌గల్లీలో ఓటు వేయాలని వృద్ధురాలిని కోరుతున్న షబ్బీర్‌అలీ



దుబ్బరెడ్డి సంఘంలో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

ఖలీల్‌వాడి: బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి ఎక్కడ కనబడటం లేదని, కమీషన్ల కోసమే వారు పనులు చేశారని నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ అన్నారు. అభివృద్ధిలో పోటీపడాలి కాని అవినీతిలో కాదని హితవు పలికారు. శుక్రవారం నగరంలోని ముదిరాజ్ గల్లీ (పోచమ్మ గల్లి, బొబ్బిలి వీధి), గంగస్థాన్ ఫేస్–1లో ఆయన ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు పరిష్కారిస్తామని హామీ ఇచ్చా రు. ఆయనకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. గంగస్థాన్ ఫేస్–1లో నగేశ్‌రెడ్డి నివాసంలో కాలనీవాసులతోపాటు రెడ్డి సంఘ సభ్యులు ఆయనను కలిసి మద్దతు తెలిపారు. అనంతరం దుబ్బ రెడ్డి సంఘంలో మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ఆధ్వర్యంలో లక్కంరెడ్డి 200 మంది అనుచరులతో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ నగరంలో కాలనీలో సమస్యలు ఎక్కడిక్కడే ఉన్నాయన్నారు. బీజేపీ ప్రభుత్వం బ్యాంక్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పారని ఇంత వరకు బ్యాంక్‌ఖాతాలకు డబ్బులు రాలేవని ఎద్దేవా చేశారు. ప్రజలను మాయమాటలతో బీజేపీ మభ్య పెడ్తుతుందన్నారు. మతాల పేరిట ప్రజలను రెచ్చగొట్టుతుందన్నారు. కేసీఆర్ పాలనలో మహిళలు బయటకు రాని పరిస్థితి ఉందన్నారు. తెలంగాణలో బెల్ట్ షాపులు, వైన్ షాపులు పెట్టి ప్రజలను తాగుబోతులుగా చేస్తున్నారని ఆరోపించారు. దీంతో వారిని ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో గెలవాలంటే రెడ్డి సామాజిక వర్గం మద్దతు తప్పనిసరని, వారు ఎవరికి మద్దతు ఇస్తారో వారికి గెలుపు అవకాశాలు ఎక్కువ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కేశ వేణు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నగేష్ రెడ్డి, ఈర్ల శేఖర్ తదితరులు ఉన్నారు.

దమ్ముంటే ఓవైసీ ప్రచారానికి రావాలి



మాట్లాడుతున్న అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ



నగరంలో ప్రచారం చేస్తున్న ధన్‌పాల్

సుభాష్‌నగర్: ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీకి దమ్ముంటే అర్బన్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి రావాలని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ సవాల్ విసిరారు. శుక్రవారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 16 మంది కార్పొరేటర్లు గెలిచిన ఎంఐఎం మద్దతుతో అర్బన్‌లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని ఓవైసీ చెబుతున్నారని, పోటీ చేసిన 40 సీట్లలో 28 మంది కార్పొరేటర్లు గెలిచి అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీకి ఇంకెంత ధీమా ఉండాలన్నారు. ప్రజలు బీజేపీ వైపు ఉన్నారనడానికి ఇంత కంటే నిదర్శనం ఏం కావాలన్నారు. బీఆర్‌ఎస్ బీజేపీపై దుష్ప్రచారం చేసి ఓట్లు దండుకోవాలని చూస్తోందని, ఎవరూ నమ్మొద్దని విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఒక వర్గం ఓట్లతో రాజకీయం చేయాలని చూస్తున్నారని, మరో వర్గం ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. అర్బన్ ప్రజలు శాంతియుత వాతావరణాన్ని కోరుకుంటున్నారని, అది బీజేపీతోనే సాధ్యమన్నారు. బీజేపీ ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, సుక్క మధు, పంచరెడ్డి శ్రీధర్, రోషన్, మాస్టర్ శంకర్, హరీష్‌రెడ్డి, ప్రభాకర్, చిరంజీవి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

రాష్ట్రంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పాలనను ప్రజలు చూశారని, వారి మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ధన్‌పాల్ సూర్యనారాయణ కోరారు. ఈసారి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. శుక్రవారం నగరంలోని 9వ డివిజన్‌లోని ఇంద్రాపూర్ కాలనీ నుంచి ధన్‌పాల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీకి నగర ప్రజల సమస్యలు ఏం తెలుసని, అందరి వాడినని తిరుగుతూ మోసపూరిత మాటలు చెప్తున్నారని విమర్శించారు. కామారెడ్డి ప్రజలు ఛీ కొడితే ఇక్కడికి వచ్చి పోటీ చేస్తున్నారన్నారు. నాయకులు కోడూరు నాగరాజు, సాయినాథ్, కిరణ్, మారుతీ, ఫ్లోర్‌లీడర్ స్రవంతిరెడ్డి, పంచరెడ్డి లింగం, న్యాలం రాజు పాల్గొన్నారు.

ధన్‌పాల్‌కు మద్దతు

ఖలీల్‌వాడి: హమాలీవాడి, దుబ్బ పూల సంఘం ఆత్మీయ సమ్మేళనం వినాయక్‌నగర్ మున్నూరుకాపు కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సంఘాలు బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్‌కు మద్దతు తెలిపాయి. ఆనంద్, నర్సింలు, అశోక్, రవి ఉన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మితే గోసపడతాం

- రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



అర్గుల్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న బాజిరెడ్డి జగన్



ఓటు వేయాలని మహిళలను కోరుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

మోపాల్: బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మితే మోసపోయి గోసపడతామని రూరల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తాడెం, మోపాల్, కంజర్, కులస్‌పూర్, చిన్నాపూర్, సింగంపల్లిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు, ప్రజలు అడుగడుగునా ఆయనకు బ్రహ్మరథం పట్టారు. పలు గ్రామాల్లో కుల సంఘాలు బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశాయి. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రూరల్ నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేస్తే.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎనలేని అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా పథకాలు అమల్జేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో నాలుగు గంటల కరెంట్ ఇచ్చేవారని, రాత్రివేళల్లో రైతులు వెళ్లి విద్యుత్‌షాక్‌కు, పాటు కాటుకు గురై చనిపోయేవారని ఆవేదన వ్యక్తంచేశారు. మళ్లీ కాంగ్రెస్ వస్తే నాలుగు గంటల కరెంట్ ఇస్తామంటుందని, ప్రజలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బీఆర్‌ఎస్ మరోసారి అధికారంలోకి వస్తే పింఛన్‌ను విడతల వారీగా రూ.5వేలకు పెంచుతామన్నారు. బీజేపీ కుల, మతాల మధ్య చిచ్చు పెడుతుంటే.. కాంగ్రెస్ సంక్షేమ పథకాలను అడ్డుకుంటుందని ఆరోపించారు. నాలుగు గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలా.. 24 గంటలు ఇచ్చే బీఆర్‌ఎస్ కావాలా అని ప్రశ్నించారు. నిజామాబాద్ రూరల్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మూడోసారి ఆశీర్వదించాలని కోరారు. నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు భూమారెడ్డి, ఎంపీపీ లతా కన్నీరాం, మొచ్చ శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, గోర్కంటి లింగన్న, శ్రీనివాస్‌రావు, ఉమాపతిరావు, శ్రీనివాస్ రెడ్డి, ముత్యంరెడ్డి, నరేష్ నాయక్, భూమయ్య, మోహన్‌రెడ్డి, ఖాజామొయినుద్దీన్, రామర్తి కిషన్, మధు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

జక్రాన్‌పల్లి: పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ కోరారు. శుక్రవారం మండలంలోని అర్గుల్‌లో యువజన నాయకుడు నందుయాదవ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన 300 మంది యువకులు బాజిరెడ్డి జగన్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా జక్రాన్‌పల్లి నుంచి అర్గుల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎంపీపీ కుంచాల విమల రాజు, జెడ్పీటీసీ పొట్కురి తనుజాశ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, గంగారెడ్డి, రాజు, జైపాల్‌రెడ్డి, నందు యాదవ్, సుధాకర్ పాల్గొన్నారు.

బాజిరెడ్డిని గెలిపించాలి



ధర్పల్లి: నిజామాబాద్ రూరల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. మాజీద్, రాజేశ్వర్ గంగాధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్, చాంద్‌మియా బాగ్ తండాలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు చిన్నారెడ్డి, వసంత్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, కాట్‌పల్లి నర్సారెడ్డి, చిన్న సాయరెడ్డి, గైండ్ల చిన్నారెడ్డి, మనోజ్, రవి పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ

నిజామాబాద్ సిటీ: శ్రీ సత్యసాయి సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం నుంచి కంప్యూటర్, టైలరింగ్, మగ్గం, జుట్‌బ్యాగ్ శిక్షణ తయారీ విధానంపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సత్యసాయి బాబా జయంతి సందర్భంగా నాందేవ్‌వాడలోని సత్యసాయి సేవా సమితి కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



గౌతమ్‌నగర్‌లో గణేశ్‌గుప్తాకు బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: నగరంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా కోరారు. ఆయన శుక్రవారం నగరంలోని గౌతమ్ నగర్, దుబ్బాలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. నగరం శాంతియుతంగా ఉంటూ మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. స్థానిక యువత కోసం ఐటీ హబ్ నిర్మాణం చేసి ఉద్యోగాలు కల్పించామని, బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేస్తే నిరంతరం జాబ్ మేళాలు నిర్వహించి యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. 17వ డివిజన్ కార్పొరేటర్ మాయవార్ సవిత రాజు, కోఆప్షన్ మెంబర్ చంద్రకళ, మాజీ కార్పొరేటర్ మాయవార్ సాయిరాం, నాయకులు మాయవార్ సంతోష్, మాయవార్ శివ, పంచారెడ్డి సురేష్, పంచారెడ్డి అనిత, పంచారెడ్డి లక్ష్మణ్, మధుకర్ రెడ్డి, రమాకాంత్ పాల్గొన్నారు.

12, 13వ డివిజన్లలో రోడ్ షో

నగరంలోని 12, 13వ డివిజన్లలోని ధర్మపురి హిల్స్, పెయింటర్స్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, నుజత్ నగర్‌లో బీఆర్‌ఎస్ ఎన్‌ఆర్‌ఐ. గ్లోబల్ కో ఆర్డినేటర్ బిగాల మహేశ్ రోడ్ షో నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి గణేశ్‌గుప్తాను గెలిపించాలని కోరారు. 15వ డివిజన్‌లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. రెడ్కో మాజీ చైర్మన్ అలీం, మాజీ డిప్యూటీ మేయర్ మీర్ మాజాజ్ అలీ, నవీద్ ఇక్బాల్, అబ్దుల్ ఖుద్దుస్, కరీముద్దీన్ కమల్, ఫయాజ్, అక్బర్ హుస్సేన్, అమర్, అక్బర్ ఖాన్, వాజీద్, సమీ, ముచుకుర్ నవీన్, కులచారి సంతోష్, చేగంటి గంగధర్, ఆకుల శ్రీశైలం, అంతరెడ్డి దేవి, కొండపాక రాజేష్, ఎర్రం గంగధర్, ఆకాష్ పాల్గొన్నారు.

బిగాల సతీమణి ప్రచారం

బీఆర్‌ఎస్ అభ్యర్థి గణేశ్‌గుప్తా సతీమణి లత, మేయర్ దండు నీతూకిరణ్‌తో కలిసి శుక్రవారం వినాయక్‌నగర్‌లో ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతు బిగాలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



వినాయక్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బిగాల లత



ధర్మపురిహిల్స్‌లో బిగాల మహేశ్

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



సుభాష్‌నగర్/నిజామాబాద్‌సిటీ: నగరంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో పునర్నిర్మించిన శ్రీ నవదుర్గ మాతా ఆలయం రెండో వార్షికోత్సవం శుక్రవారం ఆలయ కమిటీ చైర్మన్ అలుక కిషన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు, చండీ హోమం చేశారు. వార్షికోత్సవానికి శ్రీ క్షేత్రం, నాచారం గుట్ట పీఠాధిపతులు మధుసూదనానంద సరస్వతి హాజరయ్యారు. ఆలయ కమిటీ కో చైర్మన్ సంగం అమృత్‌కుమార్, చిట్టి నారాయణరెడ్డి, ఆకుల ప్రసాద్, నేతికుంట శేఖర్, గంధం వెంకటేశ్వర్లు, పోల శ్రీనివాస్, ఉమా కిరణ్, సంజీవయ్య, విశాల్, జాఫర్, జాకీర్, హనుమాన్ దాస్, స్వామి, దినేష్ బాబు, మహేందర్, సతీష్, సత్యం పాల్గొన్నారు.

నేడు నగరంలో కరెంట్ కోతలు

నిజామాబాద్‌నాగారం: నగరంలో నెలవారి మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో కరెంట్ ఉండదని టౌన్1, 2 ,3 ఏడీఈలు చంద్రశేఖర్, తోట రాజశేఖర్, వీరేశంలు తెలిపారు. నగరంలోని పవర్ హౌస్, తిలక్ గార్డెన్, వినాయకనగర్, బోర్గం, దుబ్బ, న్యూ కలెక్టర్ ఆఫీస్, ముబారక్ నగర్, సుభాష్‌నగర్, అర్సపల్లి, మిర్చి కాంపౌండ్, న్యూ హౌసింగ్ బోర్డు, గూపనపల్లి ఉప కేంద్రాల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,600	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	57,720	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	సప్త సాగరాలు దాటి -10.30,4.25
	మంగళవారం -1.30,7.30, 10.20
స్క్రీన్-3	టైగర్-3(హిందీ)-10.30,1.30, 7.30,10.30
	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	టైగర్-3(హిందీ)-12.40,7.15
	మంగళవారం(తెలుగు)-4.05,10.40
స్క్రీన్-2	టైగర్-3(హిందీ)-11.45,3.10, 6.35, 10.00
స్క్రీన్-3	జవం(తెలుగు)-11.00
	సప్త సాగరాలు దాటి(తెలుగు)-1.50, 10.40
	అన్వేషి(తెలుగు)-5.00
	మై నేమ్ ఇస్ శృతి(తెలుగు)-7.50
స్క్రీన్-4	టైగర్-3(హిందీ)-10.05
	స్పార్క్ లైఫ్(తెలుగు)-1.30, 10.30
	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-5.00
	కోడా కోలా(తెలుగు)-7.50
దేవి	మా ఊరి పొలిమేర-2(తెలుగు)
నటరాజ్	టైగర్-3(హిందీ)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	మంగళవారం(తెలుగు)

అవినీతికి చిరునామాగా బీఆర్‌ఎస్ సర్కార్

- రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి



ధర్మారం(బి)లో భూపతిరెడ్డి సతీమణి వినోదినిరెడ్డి

సిరికొండ: దేశంలోనే అవినీతికి చిరునామాగా బీఆర్‌ఎస్ సర్కార్ మారిందని కాంగ్రెస్ రూరల్ అభ్యర్థి డాక్టర్ భూపతిరెడ్డి ఆరోపించారు. మండలంలోని తాటిపల్లి, చీమన్‌పల్లి, పందిమడుగు, దుప్య తండా, మైలారం, నర్సింగ్‌పల్లి, న్యావనంది, రావుట్ల, చిన్నవాల్గోట్, పెద్దవాల్గోట్, పోత్నూర్ గ్రామాల్లో భూపతిరెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బోనాలు, మంగళ హారతులతో ఆయనకు స్వాగతం పలికారు. బాజిరెడ్డిని స్థానికుడని రెండుసార్లు గెలిపించినా మండలాన్ని అభివృద్ధి చేయకుండా ఆస్తుల్ని కూడబెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. కాంగ్రెస్‌కు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. గడ్కోల్, మైలారం తదితర గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైలారం గ్రామస్తులు ఎన్నికల ఖర్చుల కోసం భూపతిరెడ్డికి రూ.50 వేలు విరాళం అందజేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, మండలాధ్యక్షుడు రవి, ఇమ్మడి గోపి, భాస్కర్‌రెడ్డి, ఎర్రన్న, నరేష్, బన్నాజీ, కుందేళ్ల శ్రీనివాస్, నర్సింగ్, నర్సారెడ్డి, సాయారెడ్డి, సంతోష్‌నాయక్, ఆసిఫ్, మల్లేష్, లింబాద్రి, గంగారెడ్డి, మహిపాల్, నరేందర్, ముత్తెన్న, ప్రసాద్, రమేష్, లింగం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

డిచ్‌పల్లి: బీఆర్‌ఎస్ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మవద్దని రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి సతీమణి వినోదిని రెడ్డి అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. మండలంలోని ధర్మారం(బి)లో శుక్రవారం ఆమె ప్రచారం చేశారు. ఎంపీటీసీ రాజమణి మురళి, డీసీసీ డెలిగేట్స్ వాసు, ధర్మాగౌడ్, దేవకరుణ, కలగర బాబి, రామారావు, యాదబాబు, పిలిఫ్‌రాజ్, అబ్దుల్ నబీ, సింగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు పాలనాపరమైన పదవులు



తెయూ(డిచ్‌పల్లి): తెయూలో పలువురు అధ్యాపకులు పాలనాపరమైన పదవుల్లో నియామకమయ్యారు. తెయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ యాదగిరి అధ్యాపకులకు నియామక ఉత్తర్వులను శుక్రవారం అందజేశారు. అర్థశాస్త్ర విభాగాధిపతిగా పాత నాగరాజు, బీవోఎస్ చైర్మన్‌గా స్వప్న, ఇంగ్లిష్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీగా కేవీరమణాచారి, బీవోఎస్ చైర్మన్‌గా సమత, హిస్టరీ డిపార్ట్‌మెంట్ బీవోఎస్ చైర్మన్‌గా దయాకర్, పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ బీవోఎస్ చైర్మన్‌గా వెంకటేశ్వర్లును నియమించారు.

అనుమతి లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లో అనుమతి లేకుండా నడుస్తున్న బీఎడ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్ డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా అడ్మిషన్లు చేస్తు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం.మధుసూధన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899